
# చట్టాలపై ఖైదీలకు అవగాహన



2 లో..


సూర్య
www.suryaa.com
ఆదివారం 26, మే 2024




# లిక్కర్ దోపిడీ

నిబంధనలు నీల్..

- మద్యం అమ్మకాలు ఫుల్..
- సందు సందులో " మద్య " మే
- మద్యం తో మండలం ఉక్కిరి బిక్కిరి..





2 లో..

ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం రూరల్ మండలంలో రోజు రోజుకూ పుట్ట గొడుగులు లాగా పుట్టుకొస్తున్నాయి, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో వున్న రోజు రోజుకు మద్యం అమ్మకాలు పెరిగిపోతున్నాయి.మండలంలో గల గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరు, అధికారుల పర్యవేక్షణ పూర్...ఆని మండలం లో బహిరంగంగానే అరోపణలు వస్తున్నాయి.

## పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ సామాగ్రి ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానం లో సామాగ్రి రవాణాకు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

# నిబంధనలు పాటించకుంటే లైసెన్స్‌లు రద్దు

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి..



## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు

# పకడ్బందీగా చేపట్టాలి

జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో):

శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల కోసం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ తనిఖీ చేశారు.



2 లో..



# మంచివాడికి,మోసగాడికి మధ్య తేడా గమనించండి



**– రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర.**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 27న జరిగే ఖమ్మం, నల్గొండ ,వరంగల్ పట్టబద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలలో మంచివాడికి,మోసగాడికి మధ్య సమరం జరుగుతుందని,మంచివాడు ,సేవాగుణం కలిగి,విద్యావంతుడిగా ఉన్న రాకేష్ రెడ్డి ఓ పక్క మోసగాడు,బ్లాక్ మెయిలర్,అవకాశవాది అయిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న మరోపక్క ఉన్నారని తేడా గమనించి పట్టభద్రులు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య.శనివారం రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ స్థానికి బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామ,పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న ప్రచార సరళిపై సమీక్ష నిర్వహించారు. బూతుల్లో జరుగుతున్న ప్రచారం, ఓటర్ ను కలుసుకుంటున్న విధానం తదితర విషయాలపై పర్యవేక్షించాలని నాయకత్వానికి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న నిజస్వరూపం ప్రతి ఒక్కరికి తెలుసునని, విద్యావంతుడు సేవాగుణం గల రాకేష్ రెడ్డి మధ్య తేడాలను ఓటర్లకు తెలిపి ఓట్లను అభ్యర్థించాలని తెలిపారు. ప్రచారం తుది దశకు చేరుకున్న తరుణంలో మరోసారి గ్రామాల్లోని ఓటర్ల వివరాలను చూసుకొని ఓట్లు అభ్యర్థించాలని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,కొత్తూరు ఉమామహేశ్వరరావు,మండల అద్యక్షుడు యాగంటి శ్రీను,పట్టణ అద్యక్షుడు రఫీ,సీనియర్ నాయకులు దొడ్డా శంకర్ రావు,కాల్నేని వెంకటేశ్వరరావు,తుమ్మూరు దామోదర్ రెడ్డి,రమేష్,మోదుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించండి

**ముల్లపాటి సీతారాములు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్**

**వైరా.సూర్యమేజర్ న్యూస్ః–**

ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్



ఉన్నత విద్యావంతులు, యువకులు నిజాయితీ పరులు రాజకీయాల్లోకి రావాలని, ప్రజలు ఆశీర్వదించాలని పిలుపు.ఒక వ్యాపారం చెడిపోతే ఆ వ్యాపారి మాత్రమే నష్టపోతారు. ఒక వ్యక్తి ఆరోగ్యం చెడిపోతే ఆ శరీరానికి మాత్రమే నష్టం కానీ. రాజకీయాల్లో చెడు వ్యక్తులు, స్వార్థ పరులు, మోసగాళ్ళు ఉంటే మాత్రం మొత్తం సమాజమే చెడిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి, ఉన్నత విద్యావంతులు, నిజాయితీ పరులు, ప్రజాసేవ పట్ల అంకితభావం గల యువత రాజకీయాల్లోకి రావాలి. రాణించాలి అని తపనపడే వారిలో నేనూ ఒకర్ని అని అన్నారు.ఏనుగుల రాకేష్ రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి బిట్స్ పిలాని లాంటి ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో ఉన్నత విద్యనభ్యసించి, గోల్డ్ మెడల్ కొట్టి, అమెరికాలో కోట్లు సంపాదించే కొలువులు కాదని ప్రజాసేవ కోసం వచ్చారని అలాంటి నిజాయితీ పరులకు అండగా నిలవాలని అభ్యర్థన కాబట్టి ఈ నెల 27 జరిగే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 3 పై గల ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి ఒక మంచి భవిష్యత్ నాయకుడిని ఎన్నుకోవాలనిఆయనకోకారు.

## "కారుణ్య" మృతదేహానికి నివాళు లర్పించిన వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ బొర్రా రాజశేఖర్.



వైరాసూర్యమేజర్ న్యూస్: కొణిజర్ల మండలం సిద్ధి సిద్ధిక్ నగర్ గ్రామానికి చెందిన కారుణ్య భద్రాచలంలో ఓ ప్రైవేట్ కాలేజీ నందు నర్సింగ్ చదువుతూ ప్రమాదవశాత్తు మరణించినది శనివారము కొనిజర్ల మండలం సిద్దిక్ నగర్ గ్రామం నందు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వైరా శాసనసభ్యులు మాళోత్ రామ్ దాస్ నాయక్. వారితో పాటు రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రోశయ్య,రాయల పుల్లయ్య,పొట్లపల్లి శేషగిరిరావు, పొదిలా హరినాథ్, కొనకంచి మోషే,కృష్ణారావు, చింతనిప్పు నరసింహారావు, షేక్ దాదాసాహెబ్,నున్న భద్రయ్య, పల్లపు కొండలు, షేక్ రహీం,పమ్మి అశోక్, బానోత్ నరసింహారావు, షేక్ సైదా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయంలో చోరీ

**హుండీలలోని నగదుని అపహరించిన దుండగులు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలో కల్లూరు రోడ్డులోని ఎన్ఎస్పి కాలువ వద్ద కొలువైయున్న శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలకు సంబంధించిన రెండు హుండీలను ఆలయ సమీపంలోని బీడు పొలంలోకి ఎత్తుకెళ్లి హుండీలను పగల కొట్టి నగదుని అపహరించారు. ఆలయ హుండీలు అపహరణకు గురైనట్లు గమనించిన ఆలయ కమిటీ చైర్మన్ యారం వెంకటేశ్వరావు ఆలయ సమీపంలో పొదల్లో ఉన్న హుండీలను గుర్తించి విఎం బంజర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సుమారు రూ. 10 వేలు నగదు అపహరణకు గురై ఉండవచ్చని తెలిపారు. విఎం బంజర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎస్ఐ కె. వెంకటేష్ విచారణ చేపట్టారు.



## దైవ మార్గమే సన్మార్గం

**– మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ దైవాన్ని నమ్మిన వారికి ఓటమి ఉండదని,దైవ మార్గమే సన్మార్గమని తెలిపారు మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య.శనివారం వేంసూరు మండలం బీమవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన దైవ మందిరాన్ని సండ్ర ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కరుణామయుడుని



ప్రార్థించే మందిరాన్ని ప్రారంభించుకోవడం శుభ పరిణామమన్నారు. ప్రతి ఒక్కరూ దైవ స్మరణలో ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత కలగటమే కాక,సన్మార్గంలో పయనిస్తారన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్యని ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ , సునీల్ జయప్రకాష్,దైవాజనులు ఆశీర్వచనం చేసి గ్రామస్తులతో కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మండల పార్టీ కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్ , రాంబాబు ఈనగల్లా సత్యనారాయణ, కోట నగేష్, ప్రసాద్ తదితరులున్నారు.

## చెరువు ఆక్రమణ పై సొసైటీ సభ్యులు ఆందోళన

**చెరువు ఆక్రమణ పనులను అడ్డుకున్న సభ్యులు**

**చెరువు హద్ధు ను నిర్ధారించాలని తహశీల్దార్ కు ఫిర్యాదు**

**ఆక్రమణ పై సమగ్ర విచారణ జరిపిస్తాం...ఏడీ**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లోని చెరువుమాధారం చెరువు ఆక్రమణ పై మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం సభ్యులు ఆందోళణ చేపట్టారు. చెరువు చుట్టూ ఆక్రమణదారులు కబ్జా చేస్తుండటంతో సభ్యులు సమగ్ర విచారణ చేయాలని అధికారులకు ఫిర్యాదు చేశారు.శనివారం చెరువు కు అనుకుని ఉన్న కొంత మంది యంత్రాల తో చెరువు మట్టి ని తీసి హద్దులు కట్టలు వేస్తున్న విషయం తెలుసుకుని సోసైటీ అధ్యక్షుడు భాసిం, ఉపాధ్యాక్షుడు దీరవాత్ రాధాకృష్ణమూర్తి లు చెరువు వద్ద కు వచ్చి జెసీబీ నడుస్తున్న పనులను అడ్డుకున్నారు.వెంటనే మత్సశాఖ ఏడీ కి ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఘటనా స్థలం కు శాఖ ఫీల్డ్మన్ భాను చెరువు వద్ద కు చేరుకున్నారు.వివరాలు సేకరించారు.అనుమతులు లేకుండా చెరువులో పనులు చేయవద్దని ఆదేశించారు.ఈ సందర్భంగా చెరువు మాదారం సొసైటీ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కాసిం,రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూచెరువు ఆయకట్టు పరిధిలో మొత్తం 12 ఎకరాల విస్తరణ ఉండాలి అన్నారు.కానీ ప్రస్తుతం 830 ఎకరాలగా నిర్ధారించారు.అందులో కూడా దాదాపు 200 ఎకరాలకు పైగా అక్రమనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మాకు ఉన్న చెరువు విస్తరణను రెవిన్యూ శాఖ అధికారులు హద్దులు ఏర్పాటు చేస్తే తాము కంచె ఏర్పాటు చేసుకుంటామని అన్నారు.ఈ విషయంపై స్థానిక తాసిల్దార్ కు శనివారం వినతిపత్రం అందించినట్లు తెలిపారు. చెరువుకు హద్దులు నిలించుకుంటే నిరాహారదీ చేస్తామని వారు హెచ్చరించారు.ఈ విషయంపై జిల్లా మత్స్యశాఖ అధికారి అంజనేయ స్వామిని వివరణ కోరగా... సభ్యులు తమకు ఫిర్యాదు చేశారని అన్నారు.ఈ విషయంపై శాఖా తరపున విచారణ చేపట్టినట్లు తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు అందించనున్నట్లు తెలిపారు.



# మాయ మాటల కాంగ్రెస్ కు పట్టభద్రులు బుద్ధిచెప్పండి

**- గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపించండి**

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి**

**- స్థానిక ఎం ఎల్ ఏ దౌర్జన్యానికి పాల్పడుతుంది**

**- సత్తుపల్లి రూల్ చేస్తుంది ఓ మాఫియా**

**- పార్లమెంట్ కన్వీనర్ నంబూరి**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికలలో మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ మండల అధ్యక్షులు ఆచంట నాగ స్వామి పాలకొల్లు శ్రీనివాస్ రావుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాణాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 2014 కంటే ముందు తెలంగాణ ఉద్యమం జరగలేదు అన్నట్లు కేసీఆర్ వ్యవహరించడం విడ్డూరంగా ఉందని, తన పోరాటం వలన రాష్ట్రం సిద్ధించిందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాయమాటలతో అధికారం వెలగబెట్టి, పార్టీ పేరు మార్చి, అహంకారం ప్రదర్శించిన కేసీఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. 100 అబద్ధాలు చెప్పిన కేసీఆర్ కు ఓటేసిన ప్రజలు ఒక్క అబద్ధం చెబితే మాకు ఓటు వేయరా అనుకున్న రేవంత్ రెడ్డి, అసాధ్యమయినా హామీలతో ప్రజలను మభ్యపెట్టి విజయం సాధించి నేడు హామీల అమలుపై చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రే మేము ఇవ్వలేమని ఒప్పుకున్నాడన్నారు. అటువంటి కాంగ్రెస్ పార్టీ మాయల మరాఠీ తీన్మార్ మల్లన్న తీసుకొచ్చి గెలిపించాలని కోరుతున్నారని పట్టబద్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. దొంగ లంగా మాటలు చెబుతున్న కాంగ్రెస్ కు పట్టభద్రులు బుద్ధి చెప్పి, మీ ఓటు ద్వారా కళ్ళు తెరిపించాలన్నారు. తమ ప్రచారంలో పట్టభద్రులంతా ఏకగ్రీవంగా బిజెపి అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని తెలుపుతున్నారన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో గుజ్జల అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం తథ్యమన్నారు. పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి ఎం ఎల్ ఏ దంపతులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, పట్టభద్రులను ప్రైవేటు విద్యాసంస్థలను బెదిరిస్తున్నారని, ఈ నెల 27న జరిగే ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు ఓటు వేయకుంటే విద్యాసంస్థలను మూసి వేయించి అక్రమ కేసులు పెడతామంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. బిజెపి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి గుజ్జల నిబద్ధత కలిగిన బిజెపి కార్యకర్త అని, దేశం కోసం ధర్మం కోసం పాటుపడిన కార్యకర్తను అధిష్టానం మీ ముందుకు తెచ్చిందని, గుజ్జలను గెలిపించుకుంటే మోడీ దూతగా ఉంటూ, మీ సమస్యల పరిష్కారానికి ఓ శక్తి ల పనిచేస్తాడన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి దౌర్జన్యాలు అక్రమాలకు గుజ్జల ఓటమి చెందాడన్నారు. సత్తుపల్లిలో అక్రమాలు జరుగుతున్నాయని, ఒక మాఫియా సత్తుపల్లి నియోజకవర్గాన్ని రూల్ చేస్తుందని, షాడో ఎంఎల్ఏ ఒకపక్క, ఎం.ఎల్.ఏ మరోపక్క ఉంటూ మాఫియాకు అండగా నిలుస్తూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. మట్టి మాఫియా పై ఓ వ్యక్తి ఫిర్యాదు చేస్తే ,ఆ ఫిర్యాదు కాపీ ముద్దాయి చేతికి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. మాట్లాడితే కేసులు బనాయిస్తున్నారని, కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్లు, ఎం.ఎల్.ఏ పదవి దొరికిందని విమర్శనాస్త్రాలు సంధించారు.గుజ్జల గెలుపుతో అందరి ఆగడాలకు చెక్ పడుతుందని పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, నాయుడు రాఘవరావు,బాస్కర్ణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా,విజయ్,నాగరాజు,శివ,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మోడల్ స్కూల్ ప్రవేశాల జాబితా విడుదల...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే25) కారేపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులలో ఎంపికైన వారి జాబితాను శనివారం విడుదల చేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. కారేపల్లి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు జాబితాను మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జాబితాలో వరస క్రమంలో ఈనెల 28వ తేది నుండి 31వ తేది వరకు మోడల్ స్కూల్ ప్రవేశం పొందాలన్నారు. జాబితాలో 1 నుండి 25 లోపు విద్యార్థులు 28తేదిన, 26 నుండి 50 లోపు వారు 29న, 51 నుండి 75 వరకు వారు 30వ తేదిన, 76 నుండి 100 వరకు ఉన్న వారు 31న స్కూల్లో ప్రవేశానికి రావాలన్నారు. ప్రవేశంకు వచ్చే వారు ఆన్లైన్ దరఖాస్తు టీసీ, స్టడీ, కులం, ఆదాయం, ఆధార్కార్డు, బ్యాంకు పాస్ బుక్ 3 ఫోటోలతో రావాలని కోరారు. ఎంపికైన వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేయటం జరుగుతుందన్నారు.



## ఎమ్మెల్సీగా మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ ప్రచారం



ఎర్రుపాలెం, సూర్యా మేజర్ న్యూస్ :- ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఎర్రుపాలెం పట్టణంలో ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ దగ్గరికి వెళ్లి తీన్మార్ మల్లన్నని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాప రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, మండల నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, సురంశెట్టి భాస్కర్ రావు, క్లస్టర్ ఇన్చార్జిలుకడియం శ్రీనివాసరావు,కంచర్ల వెంకట నరసయ్య,గుడేటి బాబురావు,శీలం వెంకట రామిరెడ్డి,పిల్లి బోసుబాబు, మొగిలిఅప్పారావు, వేజెండ్ల శ్రీనివాసరావు, నాగులవంచ రామ్మూర్తి, గుర్రాల పుల్లారెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష,సూరంశెట్టి రాజేష్, షేక్ శభాష్,రేఖ నాగరాజు, షేక్ బాజీ,మల్లెల సాయి, మెట్టు కృష్ణ,పెనుబల్లి శ్రీనివాసరావు,సందీప్ రెడ్డి, కుడుముల మధుసూదన రెడ్డి,కూరపాటి కోటి,కొండ, యన్నం వెంకటేశ్వరరెడ్డి, జానకి శివ,బొక్క భాస్కర్, కూరపాటి నాగేశ్వరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులకు తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన రామారావు అనే వ్యక్తి నాచేపల్లి గ్రామం నుంచి నేలకొండపల్లి కి బైక్ పై వస్తున్నారు.ముదిగొండ మండలం లోని బాణాపురం గ్రామానికి చెందిన సతీష్ (30), రాము (16) అనే ఇరువురు బైక్ పై నేలకొండపల్లి నుంచి ఇంటికి వెళు తున్నారు.గ్రామ శివారులో ఉన్న దేవాలయం సమీపంలో ఢీకొన్నాయి. దీంతో సతీష్,రాము, రామారావు లకు తీవ్ర గాయాలైయ్యాయి.వీరిని 108 ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి ప్రధమ చికిత్స చేయించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభం.

**ప్రారంభించిన ఏడి నరసింహారావు, ఏవో ప్రసాద్ రాజు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు జీనుగు, జనుము విత్తనాల పంపిణి కార్యక్రమాన్ని సత్తుపల్లి వ్యవసాయ సంచాలకులు ఊళ్ళోజు నరసింహారావు, ఏవో ఎవిఎస్ ప్రసాద్ రాజు లు ప్రారంభించారు. పెనుబల్లి, కారాయగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. పెనుబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద విత్తన పంపిణీ ప్రారంభించడంతో రైతులు విత్తనాలు కొనేందుకు భారీగా తరలివచ్చారు. జీనుగులు 30 కేజీ బస్తా రూ.1116, జనుము 40కేజీల బస్తా రూ.1448 మాత్రమే నని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఒక బస్తా విత్తనాలు ఒక హెక్టారు పొలానికి సరిపోతుందని వారు సూచించారు. భూమిలో తేమ శాతం చూసుకొని విత్తనాలను చల్లుకోవాలని అనంతరం 50 శాతం పూర్తి దశలో మాత్రమే రైతులు భూమిలో కలియ దున్నుకోవడం వలన భూమికి బలం చేకూరుతుందని వివరించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని నాసిరకం నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా మెలగాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారులుపాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలబడే బి.జే.పి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి నీ గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్సీ రామ చంద్ర రావు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) ప్రచార పక్షాన నిలబడే బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రిమెందర్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ రామ చంద్ర రావు కోరారు.శనివారం శ్రీశ్రీ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాతినేని ధర్మారావు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు . మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించడంలో బిజెపి పాత్ర మరువలేని దని,మహిళలందరూ బిజెపి పక్షాన నిలబడాలని కోరారు. జాతీయవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డ వ్యక్తులు ప్రజల గొంతుకై చట్టసభల్లో కొట్లాడే వ్యక్తికి మధ్యన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు. పార్టీలు పిరాయించేవారిని నమ్మొద్దని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఈ త్రోవ లోనే ఉన్నాయని పేర్కొన్నారు విజ్ఞత గల ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్టబద్రులు ఆలోచించి బిజెపి అభ్యర్థికి మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అసెంబ్లీ కరీంనగర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులకు హాజరయ్యే ఎన్నికల సిబ్బందికి వసతి సదుపాయాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రం లోని 283, 284 పోలింగ్ బూతులలో పట్టభద్రుల ఓటర్ల కోసం త్రాగునీరు, వైద్యం, అందుబాటులో ఉండాలని అన్నారు. వేసవి దృష్ట్యా ఓటర్లకు నీడ కల్పించేటట్లు టెంట్ లు వేయాలన్నారు. మండల వ్యాప్తంగా 1971 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది మంద నాగరాజు, మరీదు లక్ష్మణ తదితరులు వున్నారు.

# ప్రభుత్వం ఆమోదం పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలి

**- గ్రామాల్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**
**- అశ్వరావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-ప్రభుత్వం ఆమోదం పొందిన విత్తనాలని రైతులు కొనుగోలు చేయాలని అశ్వరావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం సూచించారు. సోమవారం మండల పరిధిలోని చంద్రుగొండ, గానుగపాడు, రావికంపాడు, బెండలపాడు, గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అఫ్జల్ బేగం పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... వ్యవసాయ పనులు ప్రారంభవుతున్న నేపథ్యంలో రైతులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా లూజ్ విత్తనాలు అమ్మటానికి వస్తే ఆ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా కొనకూడదన్నారు. అలా ఎవరైనా వచ్చి విత్తనాలు అమ్మితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఆమోదం పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన షాపుల యజమానుల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు అలాగే కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బిల్లు తీసుకునే ముందు బిల్లుపై తప్పనిసరిగా మీరు సంతకం చేయాలన్నారు. ఈ బిల్లులను తమ పంటలు అమ్ముకునే వరకు తమ వద్దనే భద్రంగా ఉంచుకోవాలన్నారు. విత్తనాలు నాటేముందు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ అధికారులకు తమ భూమి తేమశాతం పరీక్షలు నిర్వహించుకుని విత్తనాలు నాటుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు విజయ్, సాయిబాను, శ్రీనివాస్, రైతులు, పాల్గొన్నారు.







# వైభవోపేతంగా శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్.)-మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవోపపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# విద్యావంతులూ...! విజ్ఞతతో ఓటెయ్యండి...!!

**-హక్కుల కోసం పోరాడే వ్యక్తులనే ఎన్నుకోండి**
**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించి హక్కుల కోసం పోరాడే స్వతంత్ర్య అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ గౌడ్ ను గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ కోరారు.శనివారం అశోక్ కుమార్ గౌడ్ కు మద్దతుగా జిల్లా కోర్టు ఆవరణలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ ను గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు గత రెండున్నర సంవత్సరాలుగా నిరుద్యోగులకు ఏ సమస్య వచ్చినా అశోకా హెల్ప్ లైన్ డెస్క్ ద్వారా సమస్యలను పరిస్కరించడమే కాకుండా గ్రూప్-2 గ్రూప్-3 పోస్టుల పెంపు కోసం పోరాటం చేయడమే కాక,టిఎస్పిఎస్సీ లో 16 పేపర్ల లీకేజ్ విషయాన్ని తెలంగాణ సమాజానికి మొట్టమొదటగా తెలియజేసారు.జీఓ 46 ద్వారా నష్టపోతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు.15 సంవత్సరాలు వివిధ దినపత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారని,గత ప్రభుత్వ హయంలో నిరుద్యోగ యువత కోసం పోరాడుతున్న అశోక్ పై 12 క్రిమినల్ కేసులు నమోదు చేసినా తన పోరాట పటిమను వదిలిపెట్టకుండా పోరాడుతున్నాడని,పట్టబద్రులందరూ ఓటింగ్ లో పాల్గొని నిజాయితీగల అశోక్ సీరియల్ నెంబర్ 18పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో అంబటి రమేష్,మారేపల్లి సుఖేష్,ఆకాష్,ఆనంద్,ధనుంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి..

**-ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించండి..**
**- ప్రచారం చేసిన మండల అధ్యక్షుడు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అని, ఈనెల 27న జరిగే నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పట్టుబద్రులను ఆయన కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి కెసిఆర్ తోనే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఐదు నెలలవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఉద్యోగులు నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, విద్యావంతుడు- గోల్డ్ మెడల్ సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థికి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పర్సా మాధవరావు, పెద్ద గౌండ్ల పుల్లారావు, చల్లా నాగరాజు, చల్లా రాంబాబు, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, బడుగు సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్

**జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల.**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈనెల 27న ఉదయం 8 గంనుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కు నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27 న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరు గా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కునువినియోగించుకునేందుకు గాను యాజమాన్యాలు ఆరోజు వారి ఉద్యోగులకు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వటం కానీ, లేదా వారు పని చేసే షిఫ్ట్ లను సవరించడం లేదా పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కువినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు . ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు, పారిశ్రమక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పట్టణంలో సుడిగాలి ప్రచారం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.





ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ఇల్లందు పట్టణంలో సుడిగాలి ప్రచారం చేశారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పట్టణంలోని మెయిన్ రోడ్, ఆమ్ బజార్, నెహ్రూ చౌక్, గాంధీ చౌక్,కూరగాయల మార్కెట్, శివాలయం రోడ్, సురేష్ టెక్స్టైల్స్ తదితర ఏరియాలలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్ లిస్టులోవున్న రెండవ నెంబర్ లోని తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరారు. అనంతరం మండలంలోని కొమరారం, పోలారం, తదితర గ్రామపంచాయతీలో పట్టభద్రులను కలుసుకొని తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాష, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు గోచి కొండ సత్యనారాయణ,షేక్ ఇమామ్, ఐ ఎన్ టి యు సి ఇల్లందు ఏరియా గుర్తింపు సంఘం యూనియన్ అధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు, లింగంపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిమల్లె రాజు,ఐఎన్టీయూసీ జిల్లా మహిళా నాయకురాలు వరలక్ష్మి,జగన్నాథం సుదర్శన్ కోరి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను బంపర్ మెజారిటీతో గెలిపిద్దాం





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– లక్ష గొంతుకల దిక్కార స్వరమై ఒక్క గొంతుగా మారి నియంత కెసిఆర్ ను గద్దె దింపడంలో అతని పోరాటం ఒక ప్రేర యూట్యూబ్ ఛానల్ వేదికగా తన పదునైన ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఎదిరించిన తీరుతో ప్రజల అభిమానం గెలిచిన వ్యక్తి మల్లమ్మునక్కుసూటిగా మొక్కవోని ధైర్యంతో ఉన్న ప్రశ్నించే గొంతుక మల్లన్నను గెలిపిద్దాం,చట్ట సభకు పంపిద్దామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఎమ్మెల్యే అన్నారు. శనివారం మండలంలోని ప్రేగళ్లపాడు పంచాయతీలో పట్టభద్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 27 న జరుగబోయే వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఎం పీ పీ బానోత్ మౌనిక, ఎం పీ టీ సీ సరోజ, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, లక్కినేని శ్యామ్, బానోత్ శంకర్, ఈది గణేష్, లక్కినేని మురళి, లునవత్ భద్రు. బోడ మంగీలాల్, మూడ్ సంజీవ్, పూన్య నాయక్ , సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఇరువురు మృతి.





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–గుండెపోటుతో ఇరువురు మృతి చెందిన సంఘటనలు మండలంలో శనివారం చోటుచేసుకున్నాయి. మామకన్ను గ్రామానికి చెందిన గొగ్గల సత్యం (38) ఉదయం గుండెలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలిపాడు. దాంతో స్థానికంగా ఉన్న గ్రామీణ వైద్యుని దగ్గరకు వెళ్లి అతనిని పిలుచుకొని వచ్చే లోపే మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. అదేవిధంగా ముత్తాపురం గ్రామానికి చెందిన పూణెం పాపయ్య (55) శుక్రవారం సాయంత్రం గుండె నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలపడంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా శనివారం మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె భార్య ఉన్నారు. ఈ రెండు కుటుంబాలకు పెద్ద దిక్కులు కోల్పోవడంతో ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని పలు పార్టీల నాయకులు, ఆయా గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలోఘనంగా చొప్పరి రాజమల్లు వర్ధంతి సభ.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–మాజీ ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ స్వర్గీయ చొప్పరి రాజమల్లు 14 వా వర్ధంతి సభ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే కోరం కనకయ్య చొప్పరి రాజమల్లు ఫోటో కి పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో కాంగ్రెస్ అంటే రాజమల్లు అని రాజమల్లు అంటే కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు తెచ్చిన డైనమిక్ నాయకుడు చొప్పరి రాజమల్లు అని ఆయన కొనియాడారు. తొలి తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో రాందాస్ తొ కలిసి పోరాడిన తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడని తెలిపారు. తెలంగాణ తొలి ఉద్యమ దశలోఎన్నో నిర్బంధాలకు గురై జైలు జీవితం సైతం అనుభవించారని ఇల్లందు ఏరియాలో ఒంటి చేత్తో కాంగ్రెస్ పార్టీని బ్రతికించిన నాయకుడని తెలిపారు. ఇల్లందు సింగరేణిలో కార్మికుడిగా పనిచేస్తూ యూనియన్ నాయకుడిగా కార్మిక సమస్యలను పరిష్కరించడమే కాక కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నో ప్రజా సమస్యలను పరిష్కరించిన నాయకుడని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా విజయవంతం చేసేవారని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. అలాంటి నాయకుడు నేడు లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి ఎంతో నష్టమని తెలిపారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు తీసుకుపోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జాఫర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఐఎన్టీసీ నాయకులు గోచికొండ సత్యనారాయణ,షేక్ ఇమామ్,జగన్నాథం,ఈశ్వర్ గౌడ్,కొండూరు చిన్న, మున్సిపల్ లో కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్,వార రవి, ఇల్లందు మున్సిపల్ ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు,గుర్తింపు యూనియన్ ఇల్లందు ఏరియా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు జెవిఆర్,మాజీ కౌన్సిలర్ రవి నాయక్,పర్రి శ్రీను,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్కిరాజు గణేష్, ఇమామ్, సిపిఐ నాయకులు బంధం నాగయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పింగలి నరేష్, మాజీ కౌన్సిలర్ జి సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్,జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజన్న టి.ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ దళితరత్న మేకల శ్యామ్ మాదిగ తెలిపారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మాదిగ, మాదిగ ఉపకులలోని పట్టభద్రుల మేధావులందరూ, మొదటి ప్రాధాన్యం ఓటు వేసి తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని గెలిపించండి - చల్లా శకుంతల

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–23 వ వార్డ్ లో మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు , వనమా రాఘవ సూచనల మేరకు మాజీ కౌన్సిలర్ చల్లా శకుంతల, భాస్కరరావు నాయకత్వంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం వార్డులో బి ఆర్ ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు . రాకేష్ రెడ్డి అంటే ఒక ప్రశ్నించే గొంతుక సామాన్య రైతు కుటుంబం లో పుట్టిన వ్యక్తి దేశం లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బిట్స్ పిలాని లో ఉన్నత విద్యను అభ్యసించారు. విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించారు పట్టబద్రులఎంనికల్లో గెలిచాక తన ఎం ఎల్ సి వేతనాన్ని విద్యార్థి నిరుద్యోగ సంక్షేమ నిధిగా ఏర్పాటు చేస్తా అని చెప్పిన గొప్ప మనసున్న వ్యక్తి అని వివరిస్తూ తమ అమూల్య మైన మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరారు. ప్రముఖ డాక్టర్ నాగరాజు ని, డాక్టర్ సురేందర్ ని, డాక్టర్ మోహన్ బాబు ని కలిసి ఓటు అడగడం జరిగింది.



# ఎమ్మెల్సీ గా ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి : ఈటల రాజేందర్

**-కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోలేదు**
**-6 నెలల్లో ప్రజలు ఛీ కొట్టిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి**
**-హామీల అమలుపై కాంగ్రెస్ తాత్సరంపై విరుచుకుపడ్డ ఈటల**
**-అన్ని హామీలు అమలు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తా**
**-పట్టభద్రులు అలోచించి ఓటేయాలని పిలుపు**



భద్రాద్రికొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు కేవి రంగా కిరణ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ జాతీయ నాయకులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారానికి వచ్చిన తనకు స్వాగతం చెపుతుంటే ఎన్నికల ఫ్లైయింగ్ స్కాడ్ పేరుతో ఇబ్బందులు గురిచేయాలని చూశారని, అసలు ఫ్లైయింగ్ స్కాడ్ వాళ్ళు డబ్బులు పంచె వాళ్ళని, మందు పంపిణీ చేసే వారిని వీడియోలు తీయాలని విమర్శించారు. ఆరోపించారు. అంబేద్కర్ మనకు ఇచ్చిన ఏకైక ఆయుధం ఓటు అని దాన్ని జాగ్రత్తగా వాడాలన్నారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ఉద్యమ చరిత్ర ఉందని నాటి ఇడ్లి సాంబర్ ఉద్యమం నుండి మొన్నటి తెలంగాణ ఉద్యమం వరకు తెలంగాణ తూట తిన్నది ఇక్కడి ఇక్కడి ప్రజలేనని.. ఈ జిల్లా పెద్ద చైతన్య వంతమైన జిల్లా అని పేర్కొన్నారు. ఈ సమాజం పట్ల మంచి అవగాహన ఉన్న గ్రాడ్యుయేట్ మంచి ఎవ్వరో చెడు ఎవ్వరో తెలుసుకుని ఓటు వేయాలని ఈటల సూచించారు.

**-రాజకీయ సన్యాసం చేస్తా**

ఆరు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం వచ్చిందా అసలు జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ జుట్టులో నుండి పుట్టినట్లు ఉన్నారని ఈటల రాజేందర్ విమర్శించారు. తాను గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రికి హామీలు కానీ హామలు సాధ్యం కాదని చెప్తే ఆయన వినలేదని తెలిపారు. హైదరాబాద్?లో ఉన్న భూములు అమ్మినా గత ప్రభుత్వంలో హామీలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని ఈటల పేర్కొన్నారు. అప్పట్లో దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉన్న సీఎం కేసీఆర్ 1వ తారీఖు లోపు జీతాలు ఇవ్వలేక పోయారు.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయారని ఇక కాంగ్రెస్ ఇచ్చిన హామీల సంగతి చెప్పనక్కర్లేదని ఈటల ఏద్దేవా చేశారు.

**-హామీల అమలు ఎప్పుడు?**

గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు నెలల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయలేదన్నారు. కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న ప్రశ్నించే గొంతుక కాదని, కాంగ్రెస్ నేతల ముందు పిల్లిలా తలవంచుతారని విమర్శించారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హామీలు ఇవ్వడమే కాదు వాటిని అమలు చేస్తేనే ప్రజాపాలనగా రంజిల్లుతుందని ఆరు గ్యారెంటీలతో సహా 420 రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మహిళలకు ఫ్రీబస్సు సౌకర్యం తప్ప 6 నెలల కాలంలో మిగితా ఏ హామీని అమలు చేయలేదన్నారు. బీజేపీతోనే దేశంలో సమన్యాయం, సమతుల్యత జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ దేశాన్ని 50ఏండ్లకు పైగా, రాష్ట్రాన్ని 40 ఏండ్లకు పైగా పాలించినప్పటికీ దళితులకు, మైనార్టీలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. దేశంలో జరుగుతున్న ఎంపీ ఎన్నికలు ధర్మానికి, ఆధర్మానికి జరుగుతున్న ఎన్నికలని, నరేంద్రమోదీని మూడోవసారి ప్రధానమంత్రిగా చూడలని దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ క్యాలెండర్ వేస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డికి చలనం లేదని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 12 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తద్వారా తెలంగాణలో బీజేపీ ఎక్కడ ఉంది? అనే వారికి బుద్ధి చెబుతామన్నారు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలుస్తుందో చెప్పాలని ఎద్దేవా చేశారు.

**-దేశం మోడీ పాలన కోరుకుంటుంది**

బీజేపీ పాలనలో ఒక్క కుంభకోణం కూడా లేదన్నారు. స్కాంలలో ఒక్క బీజేపీ మంత్రీ అరెస్ట్ కాలేదని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో అన్నీ కుంభకోణాలేనని%ా% ఎంతోమంది మంత్రులు జైలుకు వెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిస్తే ఆయన ఎవరిని ప్రశ్నిస్తాడో చెప్పాలన్నారు. కొన్నిసార్లు రాజకీయాల్లో ఊహించని ఫలితాలు వస్తాయని%ా% 2018లో తాను మంత్రిగా ఉన్నానని%ా% బండి సంజయ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని%ా% కానీ ఆ తర్వాత మూడు నెలల కాలంలోనే 2019 లోక్ సభ ఎన్నికల్లో అదే బండి సంజయ్ లక్ష మెజార్టీతో గెలిచారన్నారు. ఇది బీజేపీకి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఏ సర్వే సంస్థలూ ఊహించని విధంగా బీజేపీ బలపడిందన్నారు. అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అవినీతికి, అన్యాయానికి, ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న పోటీయే ఈ ఎన్నికలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు, మంత్రులకు మధ్య కుమ్ములాటలు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదన్నారు. కరోనా సమయంలో భారతదేశ ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించడమే కాకుండా ప్రపంచ దేశాలకు అందించి మానవత్వం చాటుకున్నారని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుతో నేడు కశ్మీర్ పర్యాటకంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. సైన్యానికి భరోసాగా నిలిచిన గొప్ప ప్రధాని మోదీ అని కొనియాడారు. ఒకప్పుడు భారత్.. పాకిస్థాన్ లాంటి చిన్న దేశాలకు భయపడాల్సి వచ్చిందని, నేడు ప్రపంచంలో అతిపెద్ద ఆయుధ సంపత్తి కలిగిన దేశంగా ఎదుగుతోందని తెలిపారు. పాకిస్థాన్ సైన్యం అభినందన్‌ను అరెస్ట్ చేస్తే 24 గంటల్లోనే దేశానికి తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఎయిర్‌పోర్టులో అబ్దుల్‌కలాం, మోదీని అమెరికా అవమానించిందని, అలాంటి అమెరికా.. మోదీ ప్రధాని అయ్యాక సెనేట్‌లో మాట్లాడుతుంటే అనేకమార్లు చప్పట్లతో స్వాగతించిందన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుదర్శన్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి వినోద్ రావు, మహబూబాద్ ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్సీ ఇన్చార్జ్ కడగంచి రమేష్, మాజీ అధ్యక్షులు జీవీకే మనోహర్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి, నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు, జిల్లా కార్యదర్శి పోలిశెట్టి వెంకటేశ్వర్లు, నోముల రమేష్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్ యాదవ్, పట్టభద్రులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా ఓటేసేముందు ఆలోచించండి -రేగా

**-తీన్మార్ మల్లన్నఒక బ్లాక్ మెయిలర్ - వద్దిరాజు**





కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆద్వర్యంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, హరిప్రియ నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్ తదితర ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టభద్రులను స్వయంగా కలిసి మహానేత కేసీఆర్ ఎంపిక చేసిన మన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని ఓటేసి గెలిపించవలసిన అవసరం గురించి వివరించాలన్నారు. సమీప ప్రత్యర్థి తీన్మార్ మల్లన్న బ్లాక్ మెయిలింగ్ రాజకీయాల గురించి విడమర్చి చెప్పాలన్నారు. ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు పోలింగ్ బూత్ కు వచ్చి ఓటేసే విధంగా, బ్యాలెట్ పేపర్ పై సీరియల్ నెంబర్ 3 కు ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేయాల్సిందిగా పట్టభద్రులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు ఎన్నికల పోలింగ్ శాతం పెరిగేలా పలు కీలక సూచనలు చేశారు.

## ఆశ్రమ పాఠశాల ల లో జరుగుతున్న పనులను పరిశీలించిన ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్

**-అంకంపాలెం, గొల్లగూడెం, పార్కల గండి, చీపురుగూడెం,హెచ్ ఎం లను అభినదించిన.పి ఓ.**





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం వాటిల్లినా ఉపేక్షించేది లేదని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు మండల పరిధిలోని దుర్గం పెద్ద గొల్లగూడెం, అంకంపాలెం, చీపురుగూడెం, పార్కల గండి, దమ్మపేట లో గల ఆశ్రమ పాఠశాలల లో జరుగుతున్న డార్మెటరీ పనులను, వసతి గృహాల మరమ్మత్తుల పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాలల్లో పనులు జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు జరుగుతున్న పనులపై పాఠశాలల సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు వారి ఇళ్లను మరిచేలా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలని పిల్లల శ్రేయస్సు కోసం ప్రత్యేక అధికారులు ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలలు ప్రారంభానికి ముందే పనులను పూర్తి చేయాలని అన్నారు ఈ క్రమంలోనే ఆయన పాఠశాలల్లో కలయతిరిగారు ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమైన పనులను 25వ తేదీ నాటికి పూర్తి చేసిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు రానున్న వర్షాకాల తరుణంలో పాఠశాలల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రాంగణాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు విద్యార్థినీ విద్యార్థులకు జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా త్రాగునీరు మరియు భోజనాల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు ప్రతి నాలుగు బెడ్ లకు ఒక ఫ్యాను సౌకర్యం తప్పుకుండా ఉండాలని అన్నారు ఈ దిశలోని విద్యార్థిని, విద్యార్థుల సంఖ్యను బట్టి అదనపు గదుల మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపాలని సిబ్బందిని ఆదేశించారు ఈ పరిశీలినలో ప్రత్యేక అధికారి, ఏ డి అగ్రికల్చర్ భాస్కరన్,ఐ టీ డి ఓ చంద్రమోహన్,అంకంపాలెం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు, గొల్లగూడెం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, పార్కిలగండి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ, చీపురు గూడెం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ, దమ్మపేట యస్ టీ హాస్టల్ వార్డెన్ నాగభూషణం, తదితర సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ వేతనాల చెల్లింపులో అవకతవకలు





చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–వడ్డించేవారు మనవారైతే బంతిలో చివరన కూర్చున్నా అన్నీ అందుతాయనే సామెత చర్ల మండలం గొంపల్లి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులలో రుజువైంది. మండుటెండలో కష్టపడి ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు అరాకొర వేతనం, అసలు పనులకే రాకుండా ఇళ్ల వద్ద ఉన్న వారికి పనులు చేసిన వారి కంటే ఎక్కువ వేతనం ఇదీ చర్ల మండలంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది చేస్తున్న నిర్వాకం. వివరాల్లోకి వెళ్తే చర్ల మండల పరిధిలోని గొంపల్లి గ్రామంలో గత రెండు నెలలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వారు చేసిన పనికి గాను తక్కువ కొలతలు నమోదు చేసి అసలు పనులకే రాకుండా ఇళ్ల వద్ద కూర్చున్న కొందరు వ్యక్తులకు వారు పనికి వచ్చినట్లుగా మస్టర్లు వేసి వారి ఖాతాల్లో సొమ్ము జమ చేయించారు. ఈ తతంగమంతా గ్రామంలో గతంలో మేట్ గా పనిచేసిన వ్యక్తి, టెక్నికల్ అసిస్టెంట్ సహాయంతో జరిపించాడని ఉపాధి హామీ కార్మికులు ఆరోపిస్తున్నారు. శనివారం లింగాపురంపాడు చెరువు వద్ద ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంలో ఇదే విషయమై కూలీలు ఆందోళన చేపట్టగా అక్కడకు చేరుకున్న మండల అధికారులతో కూలీలు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఉపాధి కూలీలలో ఒక వ్యక్తి సిబ్బందితో లాలూచీపడి తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట బోగస్ మస్టర్లు వేసి సుమారు మూడున్నర లక్షల రూపాయలు వారి ఖాతాల్లో పడేలా చేశారని అధికారులకు తెలిపారు. ఇదే విషయమై ఆ వ్యక్తిని అడిగితే మహిళలు అని చూడకుండా దుర్భాషలాడుతున్నారని అధికారులకు తెలిపారు. స్పందించిన ఎంపిడిఓ ఈదయ్య ఉపాధి హామీ పనుల వేతనాల చెల్లింపులో జరిగిన అవకతవకల గురించి విచారణ జరిపిస్తామని, బాధ్యులు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హామీ ఇవ్వడంతో ఉపాధి కూలీలు తమ ఆందోళన విరమించారు. కాగా కూలీలు ఆందోళన చేస్తున్న సరే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి, టెక్నికల్ అసిస్టెంట్ తమకేమీ పట్టనట్లుగా ఉండడం, అసలు అక్కడికి రాకపోవడం గమనార్హం. ఈ విషయంలో టెక్నికల్ అసిస్టెంట్ పాత్ర పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బందికి తెలియకుండా కంప్యూటర్లో మస్టర్లు నమోదు చేయడం సాధ్యం కాదని, ఆయనకు కూడా ఈ వ్యవహారంలో వాటా ఉందని ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. ఒకపక్క మండల అధికారులు ఉపాధి కూలీలకు రోజుకు 300 రూపాయలు వేతనం వచ్చేలా పని కల్పించాలని ఆదేశాలు ఇస్తుంటే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి కష్టపడిన కార్మికుల కష్టాన్ని కొల్లగొట్టి బంధువుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో కింది స్థాయి నుండి పై స్థాయి వరకు అవినీతి పేరుకుపోయిందనే విషయం ఇలాంటి సంఘటనలతోనే రుజువు అవుతుందని, కొందరు లంచగొండి అధికారులు,సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాలను అవినీతికి అడ్డాలుగా మారుస్తున్నారని వీరి వల్ల నిజాయితీ గల అధికారులకు చెడ్డ పేరు వస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. గొంపల్లి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనుల వేతనాల చెల్లింపులో అవకతవకలను విచారించి దుర్వినియోగం చేసిన సొమ్మును రికవరీ చేయాలని, మండుటెండలో కష్టపడ్డ తమకు న్యాయం చేయాలని కూలీలు కోరుతున్నారు.

# నూతన పురుగుమందుల దుకాణం ప్రారంభం



ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) –శనివారం మండల కేంద్రంలో శ్రీ యశ్వంత్ కుమార్ ట్రేడర్స్ (ఎరువులు దుకాణం) వ్యవసాయ డివిజన్ అధికారి తాతారావు, ఆళ్లపల్లి ప్రముఖ వ్యాపారవేత్త గౌరిశెట్టి నాగభూషణరావులు ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు పురుగు మందులు విక్రయించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.పంటలకు సోకిన వివిధ రకాల చీరలు నిర్మూలనకు రైతులకు అవగాహన కలిపిస్తూ.మందులు అందజేయాలన్నారు వ్యాపారంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు దీవించారు. అనంతరం శ్రీ యశ్వంత్ కుమార్ ట్రేడర్స్ ప్రోపరేటర్ కుమార్ మాట్లాడుతూ రైతులకు సరసమైన ధరలకే విత్తనాలు ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు అనుమోల వెంకటేశ్వరరావు, బూరగడ్డ రాములు, సంక ప్రభాకర్, అనుమోల వెంకటేశ్వరరావు (మర్కోడు), రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విత్తనాలపై అవగాహన



టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్)–విత్తనాల కోనుగోలు విషయులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రతల పై శనివారం సులానగర్, గోలియాతండా, మొఖం పాడు చింతోని చెల్క, కొత్త తండా గ్రామాలలో రైతులకు పత్తి విత్తనాలపై మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధీకృత డిలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, రైతులు విత్తనాలు కోనుగోలు చేసిన దుకాణం నుంచి రసిదు తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని,విత్తన ప్యాకిట్ మీద తయారీ తేది, కాలం ముగిసే తేది చూసుకోవాలని, కలుపు రాకుండా ఉండే గ్లైమోపేట్ కల్గిన విత్తనాలు (బిటి–3) అమ్మితే వ్యవసాయ అధికారులకు తెలియాలని,గ్రామాల్లో తిరుగుతూ ఎవరైనా విత్తనాలు అమ్మితే వ్యవసాయ , పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మద్దతుగా ప్రచారం

అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)–మండల నాయకులు తీన్మార్ మల్లన్నకు మద్దతుగా శనివారం అశ్వారావుపేటలో ఎన్నికల ప్రచారం జరిపారు.పట్టణంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ‘పట్టణంలో డోర్ టు డోర్ ప్రచారం జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి, నార్లపాటి రాజశేఖర్చ మండలం కో ఆప్షన్ నాయకులు ఎస్కె పాషా, సత్యవరపు బాలయ్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.



# నిరంతర కృషివలుడు నరేంద్ర మోడీ

**– దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో ఘనుడు**

**– తెలంగాణ పోరాటాల్లో చెమటోడ్చిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**– మోడీపై భారం వేసి ప్రేమందర్ రెడ్డి ని గెలిపించాలి**

**– మాజీ మంత్రి, శాసనసభ్యులు ఈటెల రాజేందర్**




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–నిరంతర కృషివలుగా పేరుగాంచిన ప్రధాని నరేంద్ర మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను ఒక ప్రణాళిక అబద్ధం గా మెరుగుపరిచి పేద, బడుగు, బలహీన వర్గాలకు పెన్నిధిగా నిలిచారని మాజీ మంత్రి శాసనసభ్యులు ఈటెల రాజేందర్ కొనియాడారు. శనివారం స్థానిక అయితా వారి ఫంక్షన్ హాల్లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేంద్ర రెడ్డిని ప్రధాని మోడీపై భారం వేసి గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రపంచ దేశాల్లోనే మోడీ ఒక స్ట్రాంగ్ లీడర్ గా పేరు తెచ్చుకున్నారని, అదే కాంగ్రెస్ పార్టీ హయాంలో మంత్రులు టుజి స్కాములు, బొగ్గు కుంభకోణాలు, బోఫోర్స్ స్కాములు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో భారతీయ జనతా పార్టీ తరఫున ప్రముఖ పాత్ర వహించారని, గత 40 ఏళ్లుగా ఆయన ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నాడని రాజేందర్ అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అహంభావం, ఒంటెద్దు పోకడలతో ప్రజలకు దూరమయ్యారని, డిక్లరేషన్ల పేర కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చులకన అయిపోయిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు డిఏలు రాక, నిరుద్యోగులు ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ అమలు జరగక, రైతులకు రెండు లక్షలు మాఫీ జరగక, గృహలక్ష్మి పథకంలో తులం బంగారం, ఆడపిల్ల చదువుకుంటే స్కూటీ, మహిళలలకు రూ.250 ఆర్థిక సహాయం లాంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ తిలోదకాలు ఇచ్చిందని ఆయన దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లా లోని పట్టభద్రులు చాలా చైతన్యవంతులని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు వారిని డబ్బుతో కొనాలని చూస్తే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ అధ్యక్షత వహించగా మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోద్ బాబు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు సుభాష్ గౌడ్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి గోపికృష్ణ ,పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి నాళ్ల సోమ సుందర్, నాయకులు దోమల మహేష్ మావునూరి మాధవ్, రేళ్ళ నాగరాజు, నిర్మల దేవి, రాందాస్ నాయక్, హైమావతి, మురళీకృష్ణ, శాసనాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 26, మే 2024

# ఇంటిని మరిపించేలా వసతి గృహాల్లో సౌకర్యాలు



భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్

అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)–గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఇంటిని మరిపించేలా పాఠశాలలు, వసతి గృహాలు అన్ని సౌకర్యాలతో సర్వ సుందరంగా పూర్తిస్థాయిలో విద్యార్థులకు పనికి వచ్చే విధంగా స్పెషలాఫీసర్లు,పధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాఠశాలలు ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ పేర్కొన్నారు. శనివారం అశ్వరావుపేట మండలంలోని చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని టాయిలెట్లు, వాష్ రూములు, మంచినీటి పంపులు పాఠశాల చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలు, సైడ్ కాలువలను, డార్మెటరీ, తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల, వసతిగృహ లను ప్రతిరోజు పాఠశాలలను శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నందున తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థినీ విద్యార్థులకు అణువుగా ఉండేలా పాఠశాలకు సంబంధించిన ప్యాచ్ వర్కులు, మైనర్ రిపేర్లు మరియు ప్రతి తరగతి గదిలో, డైనింగ్ హాలులో ,డార్మెటరీలలో, గాలి వెలుతురు సక్రమంగా వచ్చేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు కలిపి ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వేరుగా ఉంచడం జరిగిందని, పాఠశాలలకు సంబంధించి మైనర్ రిపేర్లు మరియు ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు అమర్చే పనులు ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభించి 25వ తేదీ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని ప్రత్యేక అధికారులకు ఆదేశించడంతో అన్ని పాఠశాలల్లో చాలావరకు అన్ని ఏర్పాట్లు సమకూర్చడం జరిగిందని, విద్యార్థులు కింద పడుకోకుండా డబుల్ కాట్ మంచాలు కట్ చేయించి ప్రతి విద్యార్థి మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేసామ అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు టాయిలెట్లు, వాష్ రూములలో అపరిశుభ్రం లేకుండా శుభ్రంగా ఉండేలా ఏర్పాటు చేశామని, ఫ్లోరింగ్ పగళ్ళు తేలిన చోట ప్యాచ్ వర్క్ చేయించామని, అలాగే టాయిలెట్, వాష్ రూమ్లలో యాసిడ్ తో శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించామని, పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించే విధంగా హెచ్ఎం లకు ఆదేశాలు జారీ చేశామని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చేపట్టడం జరిగిందని అన్నారు. పాఠశాలల పైన వర్షపు నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు కిందకు వచ్చేలా చూడాలని



అన్నారు. పాఠశాలలో తెరిచే నాటికి విద్యార్థులు రాగానే వారు ఇంటిని మర్చి పోయేలా మంచి వసతి సౌకర్యాలు కల్పించి వారి విద్యకు ఆటంకం కలగ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వివిధ క్రీడలలో రాణించడానికి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన క్రీడా స్థలాలు పిల్లలకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దాలని ఆయన సంబంధిత స్పెషలాఫీసర్లకు ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని వంట గదులు, మంచాలు, మరియు గోడలకు జరుగుతున్న ప్యాచ్ వర్క్ లను ఆయన పరిశీ లించి పాఠశాల మరియు వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైతే ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు అదనంగా తరగతి గదుల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపించాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్/ ఐ టి డి ఏ డి ఈ రామిరెడ్డి , దమ్మపేట ఏటి డి ఓ చంద్రమోహన్, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్





కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–శనివారం కొత్తగూడెం ఏరియాలోని ఎం సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 101 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న గా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. 101 దరఖాస్తులకు గాను 49 మంది క్వార్టర్స్ ను వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 07 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు , 45 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, డివైఎస్ఈ (సివిల్) పి. అచ్యుతరామయ్య, డిజిఎం (ఈఎం) కేవిఆర్ ప్రకాష్ , డివైపిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం.మురళి, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న గెలిపించాలని విస్తృత ప్రచారం

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– శనివారం రోజున ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి జీ.కే ఓ సి పి, ఎస్.ఎన్.పి.సి, ఆర్ సి హెచ్ పి,నందు ఉద్యోగులను, సూపర్వైజర్, అధికారులను కలిసి లిమే 27న సోమవారం జరగనున్న నల్గొండ, వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా మిత్రపక్షాలు సిపిఐ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, అలాగే ఉద్యోగులను సూపర్వైజర్ లను ,అధికారులను కలిసి వారితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు . ఈ కార్యక్రమంలో, ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు ఆన్తోటి నాగేశ్వరరావు ఐఎన్టీయూసీ ఫిట్ కార్యదర్శులు, గోపు కుమార్ స్వామి, మోహన్ రెడ్డి,శంకర్ బాబు, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ కార్యదర్శి విప్లవ రెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ బిక్షపతి, ఎస్ లక్ష్మణరావు, పోశం శ్రీనివాస్, ,ఐఎన్టియుసి సీనియర్ నాయకులు కృష్ణమోహన్, జిదుల రాజేశ్వరరావు, రామారావు, కుమార్ స్వామి, వసంత్, సంపత్, రమేష్(ఘని), శ్రీరామ్మూర్తి, కోరి, లాల్ అహ్మద్, నరేష్ ,ప్రవీణ్ కుమార్, యాకూబ్ పాషా, మదర్ సాబ్, హబీబ్ రాధాకృష్ణ, సాంబశివరావు, జానీ, కోలుగూరి శ్రీనివాస్, కవిరాజు,నరసింహరాజు ,శివ మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్నను గెలిపించండని కలెక్టరేట్ ఉద్యోగులను ఓట్లు అభ్యర్దించిన

## –భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కో–ఆర్డినేటర్ నాగా సీతారాములు



కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్ )– సిపిఐ, సిపిఎం, టిజెఎస్ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కో–ఆర్డినేటర్ నాగా సీతారాములు కలెక్టరేట్ ఉద్యోగులను ఓట్లు అభ్యర్థించారు. తీన్మార్ మల్లన్న గెలుపు చారిత్రక అవసరమని ప్రతి పట్టబద్ధ ఓటరు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, విజ్ఞులైన ప్రతి పట్టబద్రుల ఓటరు ప్రశ్నించే గొంతుకైన తీన్మార్ మల్లన్న ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, శంకర్ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, జడ్పీటీసి సభ్యులు బరిపటి వాసుదేవరావు, టిజెఎస్ శివప్రసాద్, మాజీ జడ్పీటీసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఆంతోటి పాల్, ఎల్డిఎమ్ కన్వీనర్ బద్ది కిషోర్, సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డా రవి, టీజెఎస్ నాయకులు దేవదానం, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, హెచ్ మధు, భూక్యా గిరి ప్రసాద్, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, పులి సత్యనారాయణ, వజ్జల రాము, పాబోలు నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు, యువజనకాంగ్రెస్ నాయకులు వుండేటి శాంతివర్ధన్, లక్ష్మణ్, ఇమ్మడి నవీన్, వసుమల్ల సుందర్, సత్తార్, గౌస్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి..

## వరస ప్రమాదాలతో ప్రజలు బెంబేలు..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) వరస రోడ్డు ప్రమాదాలతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఏ నిమిషంలో ఏ ప్రమాదం గురించి వినాల్సి వస్తుందో అని ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని బ్రతుకు జీవుడా అంటూ కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారు గత వారం రోజులుగా మండలంలో జరిగిన వరస రోడ్డు ప్రమాదాలలో అతి చిన్న వయసు యువకులు ఘోర రోడ్డు ప్రమాదాలకు బలి అయి కన్నవారి కడుపులో చిచ్చు పెడుతున్నారు అదుపు లేని అతివేగాలతో భారీ వాహనాలు, మద్యం మత్తులో యువకులు, ప్రమాదపు సూచికల బోర్డులు పెట్టని సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో పలువురి నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి ఈ క్రమంలోనే మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వాహనం ముష్టిబండ గ్రామానికి చెందిన కోలేటి ధర్మరాజు (41) సంవత్సరాలు గల వ్యక్తిని ఢీకొనటంతో రోడ్డు పక్కన ఉన్న చెట్లలో పడిపోయాడని రెండు గంటల అనంతరం రోడ్డు పక్కన పడి ఉన్న ధర్మరాజును స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు ఈ దిశలోనే స్థానికులు సమాచారం మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు..



# బహుజన రాజ్యమే మారోజు వీరన్న కల

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలతో ఇది సాధ్యం**

**-సంఘటిత ఉద్యమాలు, పోరాటాలకు సిద్ధం కావాలి**

**-పలువురు వక్తల పిలుపు**



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): శతాబ్దాల నుండి ఆధిపత్య కులాల కారణంగా బానిస బ్రతుకుల సంకెళ్ళలో మ్రగ్గుతున్న దళిత బహుజనుల విముక్తి , సాధికారత ... బహుజన రాజ్యంతోనే సాధ్యమని వర్గ – కుల పోరాట సిద్ధాంత కర్త మారోజు వీరన్న కల , ఇది బహుజను లైనా ఎస్సీ , ఎస్టీ ,బీసీ , మైనార్టీ సంఘటిత పోరాటం తోనే సాధ్యమని , ఇందుకు బహుజనులు సంఘటిత ఉద్యమాలు , పోరాటలకు సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శని వారం స్తానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో లంబాడి పోరాట హక్కుల పోరాట సమితి , నంగారా భేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతూ బద్రు నాయక్ అధ్యక్షతన మారోజు వీరన్న 25వ సంస్మరణ సభ జరిగింది. తొలుత మారోజు వీరన్న చిత్రపటం తో పాటు చిట్యాల ఐలమ్మ , సావిత్రిబాయి పూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ఫాతిమా షేక్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలలో రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, వెలమల నాయకత్వం విరాజిల్లుతున్న కాలంలో ... పూలే ,అంబేద్కర్ ల భావజాలం మేరకు రాజ్యాధికారం లేని జాతులు అంతరించిపోతాయి , సామాజిక ఉద్యమం తో పాటు రాజకీయ కార్యాచరణ వేదిక అవసరమని గ్రహించిన కాన్షిరాం చేసిన ప్రయోగం , మారోజు వీరన్న వర్గ బి కుల జమిలి సిద్ధాంతం బహుజన రాజ్యం ఎర్పాటు కూ అనేక ఉద్యమాలు , పోరాటాల కు దారి తీసాయి అన్నారు. ఇప్పటికీ కమ్యూనిస్టు పార్టీలలో బహుజనులు నాయకత్వ శ్రేణిలో లేరని , దీనికి మన దేశంలో నెలకొన్న నిచ్చెన మెట్ల వ్యవస్థ , ఇంకా తొలగిపోని కుల ప్రభావం కారణమన్నారు. మారోజు వీరన్న కన్న ముందు అంబేద్కర్ ,అంబేద్కర్ కన్నా ముందు పూలే వీరి అందరికన్నా ముందు మరి ఎంతోమంది బహుజన రాజ్యం కోసం పోరాటాలు చేశారని , ఈ పోరాటాలు మునుముందు కూడా సాగుతాయని తెలిపారు. ఎప్పుడైతే దేశంలో బహుజన రాజ్యం స్థాపించబడుతుందో అప్పుడే మారోజు వీరన్న కల నెరవేరుతుందని దీనికోసం మనమంతా సంఘటిత ఉద్యమాలు తలపెట్టాలన్నారు. మారోజు వీరన్న సహచరులు కోలా జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ కాలర్ మార్క్స , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , గౌతమ బుద్ధుడు భావజాలం మేళవించి ,రూపొందించిన తన సిద్ధాంతంతో మారోజు వీరన్న బహుజన రాజ్యం కోసం కృషిచేసి అమరులయ్యారని , ఆయన ఆశయ సాధనకు ఆయన ప్రారంభించిన ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాధన కోసం వివిధ రకాల ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక నూ రూపొందించిన వీరన్న ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన పార్టీలు మూడు కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయాన్ని ఆనాడే వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. కాబట్టి బహుజనులు తమ రాజ్యం కోసం బహుముకాలుగా సైదాంతిక పోరాటం తో పాటు అందుకు తగ్గిన కార్యచరణ తో ముందుకు కదలాలన్నారు. దొడ్డి కొమరయ్య చలనచిత్ర దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ రాజ్యం ఎప్పుడు పేదల పక్షాన ఉండదని ,అలాగే పేదల తరపున పోరాడే వాళ్లను హతమార్చుతుందని వివరిస్తూ , అందుకే దళిత , బహుజన రాజ్యం కోసం పాటుపడుతున్న మారోజు వీరన్న ను రాజ్యం హత్య చేసిందన్నారు . తన ఈ చిత్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో పాటు తెలంగాణ మలి దశ , మారోజు వీరన్న గురించి కూడా చూపుతామన్నారు. మనం మన బ్రతుకులు బాగుపడాలంటే తప్పనిసరిగా బహుజన రాజ్యం ఏర్పడాలని , అందుకు మారోజు వీరన్న చూపిన బాట లో మనం నడవాలి అన్నారు. ఐలమ్మ వారసురాలు చిట్యాల శ్వేత ఐలమ్మ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ రాజ్యాంగం ఉండబట్టి మనం ఈ విధంగా జీవించగలుగుతున్నామని , ఆ రాజ్యాంగం లేకుంటే మనతోపాటు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా చనిపోయినట్లేనని అన్నారు. నేడు కొందరు రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్నారని ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వర్గాలు రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు ఎస్కే . నజీమా మాట్లాడుతూ మారోజు వీరన్న చూపిన బాట మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆ బాటలో మన హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ హక్కుల సాధన సమితి అధ్యక్షురాలు మారోజు సృజన , సఖి అడ్మిన్ సరిత , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సమ్రిన్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , పగిడిపల్లి నాగేశ్వరావు , రవీందర్ నాయక్ ,అనిల్ ,జగదీష్ ,రమేష్ ,వీరన్న ,శ్రీనివాస్, పద్మచారి ,ఉష ,జ్యోతి, కృష్ణవేణి ,మురళి , రాంబాయమ్మ , పావని, మహాలక్ష్మి, జయ ,నాగమణి, శ్రావణి, రాము, హరి ,నాగరాజు, లలిత ,రమా దేవి , శోభన్ నాయక్ , తదితరులు పాల్గొన్న గా కరీంనగర్ నుంచి వచ్చిన ప్రజా గాయకుడు గజ్జల అశోక్ పాడిన తెలంగాణ పాటలు ఆకట్టుకున్నాయి.

# పలు పంచాయతీలను తనిఖీ చేసిన డి.పి.ఓ చంద్రమౌళి





ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)శనివారం మండలపరిదిలోని పలు గ్రామ పంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి ఆకస్మికంగా తనిఖీ చేసారు ఈ మేరకు అనంతోగు గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు.వైకుంట ద్వామాలు వాడుకలోకి తీసుకు రావాలని డంపింగ్ షెడులలో సేంద్రియ ఎరువులను తయారు చేయాలని సూచించారు పల్లెప్రకృతి వణాలు నర్సరిలలో పండ్లమొక్కల పెంపకం చేపట్టాలన్నారు ప్రతీ పంచాయతీలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కలిపించి పనులు ముందుగానే మొదలు పెట్టాలని సూచించారు.ప్రతి అధికారి విదులపట్ల అంకితభావంతో పనిచేయాలని నిర్లక్షం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బత్తిన శ్రీనివాసరావు కార్యదర్శులు ప్రవీణ్ త్రివేణి,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిని మరిపించేలా వసతి గృహాల్లో సౌకర్యాలు

**భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతిక్ జైన్**

అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)–గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఇంటిని మరిపించేలా పాఠశాలలు, వసతి గృహాలు అన్ని సౌకర్యాలతో సర్వ సుందరంగా పూర్తిస్థాయిలో విద్యార్థులకు పనికి వచ్చే విధంగా స్పెషలాఫీసర్లు,పధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాఠశాలలు ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ పేర్కొన్నారు. శనివారం అశ్వరావుపేట మండలంలోని చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని టాయిలెట్లు, వాష్ రూములు, మంచినీటి పంపులు పాఠశాల చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలు, సైడ్ కాలువలను, డార్మెటరీ, తరగతి గదులను ఆయన పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల, వసతిగృహ లను ప్రతిరోజు పాఠశాలలను శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నందున తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థినీ విద్యార్థులకు అణువుగా ఉండేలా పాఠశాలకు సంబంధించిన ప్యాచ్ వర్కులు, మైనర్ రిపేర్లు మరియు ప్రతి తరగతి గదిలో, డైనింగ్ హాలులో ,డార్మెటరీలలో, గాలి వెలుతురు సక్రమంగా వచ్చేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పడుకునే రూములలో నాలుగు బెడ్లకు కలిపి ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వేరుగా ఉంచడం జరిగిందని, పాఠశాలలకు సంబంధించి మైనర్ రిపేర్లు మరియు ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు అమర్చే పనులు ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభించి 25వ తేదీ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని ప్రత్యేక అధికారులకు ఆదేశించడంతో అన్ని పాఠశాలల్లో చాలావరకు అన్ని ఏర్పాట్లు సమకూర్చడం జరిగిందని, విద్యార్థులు కింద పడుకోకుండా డబుల్ కాట్ మంచాలు కట్ చేయించి ప్రతి విద్యార్థి మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేసామ అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు టాయిలెట్లు, వాష్ రూములలో అపరిశుభ్రం లేకుండా శుభ్రంగా ఉండేలా ఏర్పాటు చేశామని, ఫ్లోరింగ్ పగళ్ళు తేలిన చోట ప్యాచ్ వర్క్ చేయించామని, అలాగే టాయిలెట్, వాష్ రూమ్లలో యాసిడ్ తో శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించామని, పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించే విధంగా హెచ్ఎం లకు ఆదేశాలు జారీ చేశామని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చేపట్టడం జరిగిందని అన్నారు. పాఠశాలల పైన వర్షపు నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు కిందకు వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలలో తెరిచే నాటికి విద్యార్థులు రాగానే వారు ఇంటిని మర్చి పోయేలా మంచి వసతి సౌకర్యాలు కల్పించి వారి విద్యకు ఆటంకం కలగ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వివిధ క్రీడలలో రాణించడానికి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన క్రీడా స్థలాలు పిల్లలకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దాలని ఆయన సంబంధిత స్పెషలాఫీసర్లకు ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని వంట గదులు, మంచాలు, మరియు గోడలకు జరుగుతున్న ప్యాచ్ వర్క్ లను ఆయన పరిశీ లించి పాఠశాల మరియు వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైతే ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు అదనంగా తరగతి గదుల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపించాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

ఖమ్మం, (సూర్య బ్యూరో):తనను అభిమానించే కార్యకర్తలను తుమ్మల గుర్తించే తీరు నిజంగా ఆశ్చర్యం వేస్తుంది. శనివారం నేలకొండపల్లి మండలం పరిధి లోని అప్పలనరసింహ పురం గ్రామానికి చెందిన మా టీమ్ తుమ్మల సోషల్ మీడియా సైనికుడు గడేటి నరసింహరావు ఫ్యామిలీ తో సూర్యాపేట జిల్లా బేతోలు గ్రామం వెళ్ళి వస్తుండగా తుమ్మల ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ఎమ్మెల్సీఓట్ల ప్రచారం ముంగించుకుని వస్తుంటే నరసింహరావు తుమ్మల కి నమస్తే అనడం తుమ్మల నరసింహరావు ను గుర్తు పట్టి ఫోన్ చేసి కాన్వాయి వెంటే కోదాడ చందర్ రావు ఇంటివద్దకు రమ్మని అక్కడ నరసింహరావు కోరిక మేరకు ఫ్యామిలీ తో ఫోటో దిగడం జరిగింది , తన పట్ల చూపిన ప్రేమ కు నరసింహరావు తుమ్మల కి ఎంతో సంతోషతో కృతజ్ఞతలు తెలిపాడు

